Namaste Telangana

# పోలీసు హౌసింగ్‌లో నియామకాలు చేపట్టండి

- సీఎంను కోరిన సంఘం అధ్యక్షుడు అజ్మీర రాందాస్

క్రైంబ్యూరో, నమస్తేతెలంగాణ: రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడుతున్న నేపథ్యంలో పోలీసు గృహనిర్మాణ సంస్థలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అజ్మీర రాందాస్ బుధవారం సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదలజేశారు. 20 ఏండ్లుగా పోలీసు గృహ నిర్మాణ సంస్థలో ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరుగులేదన్నారు. రాష్ట్రంలో ఏర్పడుతున్న 17 నూతన జిల్లాల్లో కొత్తగా పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయం, కార్యాలయాల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. కొత్త జిల్లాలు, కొత్త కట్టడాలు, పర్యవేక్షణ కోసం కొత్త ఇంజినీర్లను, జూనియర్ అసిస్టెంట్లను నియమించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవసరాల నేపథ్యంలో 70 మంది సివిల్ ఇంజినీర్లు (ఏఈఈ), 50 మంది జూనియర్ అసిస్టెంట్ల నియామకం కోసం అనుమతి ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును కోరారు.